క్లుప్తంగా

విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేయండి

కూకట్‌పల్లి: విద్యుత్ సమస్యలపై ఫిర్యాదుల కోసం అధికారుల నూతన ఫోన్ నెంబర్లను గురువారం ప్రకటించారు. కూకట్‌పల్లి సెక్షన్ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ టోల్ ఫ్రీ నంబర్ 1912, ఎఫ్ఓసీ నంబర్ 8712472717, ఏఈ కూకట్‌పల్లి 8712472700, ఏడీఈ కూకట్‌పల్లి 8712472694, డీఈ కూకట్‌పల్లి 8172472652, ఆల్విన్‌కాలనీ సెక్షన్ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ టోల్ ఫ్రీ నంబర్ 1912, ఎఫ్ఓసీ నంబర్ ఆల్విన్‌కాలనీ 8712472713, ఏఈ ఆల్విన్‌కాలనీ 8712472696, ఏడీఈ కూకట్‌పల్లి 8712472694, డీఈ కూకట్‌పల్లి 8712472652, భాగ్యనగర్ సెక్షన్ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ నంబర్‌లు టోల్‌ఫ్రీ నెంబర్1912, ఎఫ్ఓసీ నెంబర్ 8712472715, ఏఈ భాగ్యనగర్ 8712472698, ఏడీఈ కూకట్‌పల్లి 8712472694, డీఈ కూకట్‌పల్లి 8712472652 నంబర్‌లలో సంప్రదించగలరు.

కాముని చెరువు అభివృద్ధి పనుల పరిశీలన


పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం తదితరులు

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దర్‌నగర్ ఈ బ్లాక్ ప్రాంతంలో కాముని చెరువు అభివృద్ధి పనులను కార్పొరేటర్ సబిహా బేగం గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చెరువు చుట్టూ బండ్ ఫార్మేషన్, సేఫ్టీ గ్రిల్ వర్క్ తదితర అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏఈ శివారెడ్డి, ఇరిగేషన్ శాఖ ఏఈ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జియో ఫేషియల్ సైన్స్‌లో ప్రొఫెసర్‌కు అవార్డు



ప్రొఫెసర్ డా. టి. విజయలక్ష్మి

బాలానగర్: జేఎన్‌టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డా. టి. విజయలక్ష్మి జియో ఫేషియల్ సైన్స్‌లో బెస్ట్ యూనివర్సిటీ అవార్డుకు ఎంపికయ్యారు. దీంతో పాటు ఆమెకు ఫ్యాకల్టీ ఫెలో అవార్డును 17న ఐఐటీ ముంబైలో నిర్వహించనున్న సదస్సులో అందజేయనున్నారు. జియో ఫేషియల్ సైన్స్ సాంకేతిక రంగాల్లో జేఎన్‌టీయూహెచ్ చేస్తున్న కృషి, ఫోస్సీ జి.ఐ.ఎస్ కార్యక్రమాల్లో విశ్వవిద్యాలయపు చురుకైన భాగస్వామ్యానికి గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. జియో ఫేషియల్ విజ్ఞానంలో విద్య, శోధన, సామాజిక అవగాహన పెంపొందించడంలో ఆమె చేసిన సేవలకు ఈ గౌరవం లభించింది.

5 సర్కిళ్లు | 6 లక్షల మొక్కలు

వన మహోత్సవంలో మొక్కలు నాటేందుకు సిద్ధం

గ్రీన్ కూకట్‌పల్లి లక్ష్యంగా అధికారుల ప్రణాళికలు


హెచ్ఎంటీ మైదానంలోని నర్సరీలో వన మహోత్సవానికి సిద్ధంగా ఉన్న మొక్కలు

కూకట్‌పల్లి: గ్రీన్ కూకట్‌పల్లిగా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోన్ అధికారులు వన మహోత్సవానికి రంగం సిద్ధం చేశారు. ప్రతి ఏటా వర్షాకాలం జరిగే వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సుమారు 6 లక్షల మొక్కలతో 5 సర్కిళ్లలో కొత్త మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేశారు. జోన్ పరిధిలోని కూకట్‌పల్లి, మూసాపేట, గాజుల రామారం, కుత్బుల్లాపూర్, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో జీహెచ్ఎంసీ అర్బన్ బయో డైవర్సిటీ అధికారులు ఇప్పటికే పలు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. వచ్చే వారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టే ముందు ఆయా సర్కిళ్ల పరిధిలోని పార్కులు, రోడ్లు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, ప్రభుత్వ స్థలాలు, రోడ్డు పక్కన స్థలాలు, ప్రైవేట్ స్థలాలను పరిశీలించనున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజల భాగస్వామ్యంలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే అన్ని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌లను సంప్రదించి వారికి అవసరమయ్యే మొక్కలను పంపిణీ చేసేందుకు ఆయా సంఘాల ద్వారా లెక్కలు తీసుకున్నారు. అదే విధంగా పార్కులలో కొత్తగా నాటే మొక్కలు, గతంలో నాటిన మొక్కలు, ఎండిన స్థానంలో కొత్త మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందించారు. ప్రజల భాగస్వామ్యంతో అన్ని పార్టీల నాయకులు, ఎన్‌జీఓలు, యువజన సంఘాల భాగస్వామ్యంతో కాలనీల్లో, 5 సర్కిళ్ల పరిధిలో సుమారు 1.50 లక్షల మొక్కలు నాటాలని బయో డైవర్సిటీ అధికారులు అంచనా వేస్తున్నారు. వీటన్నింటికి హెచ్ఎంటీ గ్రౌండ్, దూలపల్లి ఫారెస్ట్ ప్రాంతం నుంచి మొక్కలు సేకరిస్తున్నారు. ఒక్కో సర్కిల్‌కు ఒక హార్టికల్చర్ మేనేజర్‌ను ఏర్పాటు చేసి ఆయా సర్కిళ్ల పరిధిలో మొక్కల డిమాండ్ ఆధారంగా అన్ని ప్రాంతాలకు మొక్కలను సరఫరా చేయనున్నట్లు తెలిపారు. రెండు విడుతల వారీగా మొక్కలను ఆయా ప్రాంతాలకు పంపించనున్నట్లు బయో డైవర్సిటీ అధికారులు తెలిపారు.

గృహాల పరిధిలో మొక్కల పంపిణీ

కూకట్‌పల్లి జోన్ పరిధిలోని అయిదు సర్కిళ్లకు నర్సరీ అంటు కట్టి పెంచిన మొక్కలు మాత్రమే కాకుండా దూలపల్లి ఫారెస్టు ప్రాంతంలో పెంచిన మొక్కలను కూడా దిగుమతి చేసుకుని కాలనీ బస్తీల ప్రజలను జాగృతం చేస్తూ వారి ఇంటి పరిసర ప్రాంతాల్లో మొక్కలను నాటే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు హార్టికల్చరల్ అధికారులు సూచనలు చేశారు. ముఖ్యంగా నిమ్మ, దానిమ్మ, కరివేపాకు, జామ, అల్ల నేరేడు, ఉసిరి, నిమ్మ, గోరింటాకుతో పాటు పూలమొక్కలు మందారం వంటి మొక్కలను ఇళ్లల్లోకి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గృహ అవసరాల కోసం మొక్కలు కావల్సిన వారు తమ ప్రతినిధులను సంప్రదించాలని అధికారులు తెలిపారు. ఇక రహదారులకు ఇరువైపులా ప్రభుత్వ కార్యాలయాలు, పార్కు స్థలాల్లో రావి, వేప, చింత, అల్ల నేరేడు, గానుక, బాదం , బహునీయ వంటి మొక్కలను సిద్ధం చేశారు.

ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం

మైదానాల్లో, పార్కుల్లో, ప్రభుత్వ స్థలాల్లో వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపించనున్నట్లు అధికారులు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా జోన్ అధికారులు ఇప్పటికే పలు దపాలుగా సమీక్ష నిర్వహించారు.

ఆరు లక్షల మొక్కలు సిద్ధం

కూకట్‌పల్లి జోన్ పరిధిలో 5 సర్కిళ్లకు గాను 6 లక్షల మొక్కలను నాటే విధంగా జోనల్ హార్టి కల్చరల్ అధికారులు సిద్ధం చేశారు. ఇప్పటికే ప్రభుత్వ స్థలాలను, మైదానాలను, ప్రభుత్వ కార్యాలయాను ఎంపిక చేశారు. మొదటి విడుతగా 3 లక్షల మొక్కలను పంపిణీ చేసి అనంతరం మరో 3 లక్షల మొక్కలను కూడా పారిశ్రామిక ప్రాంతాల్లో, జాతీయ రహదారికి ఇరువైపులా, చెరువుల వద్ద మొక్కలను నాటేందుకు ఆయా స్వచ్ఛంద సంఘాలతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

మొక్కల పంపిణీ, సంరక్షణకు చర్యలు



గతంలో మొక్కలు నాటి ఎండిన చోట కొత్త మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకోసం సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మొక్కలను సంరక్షించే బాధ్యతను అప్పగిస్తున్నాం. కాలనీల్లో, ఇంటి పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటేందుకు 5 సర్కిళ్ల పరిధిలోని అన్ని డివిజన్‌లలోని వెల్ఫేర్ సంఘాలు కాలనీ వాసులకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలు కూడా వన మహోత్సవ కార్యక్రమానికి పూర్తి స్థాయిలో సహకరించాలి.
– విజయరాణి, హార్టికల్చర్ అధికారి.

బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం సహకారం

• ఎమ్మెల్సీ విజయశాంతి


బోనాల పండుగ చెక్కులందజేస్తున్న ఎమ్మెల్సీ విజయశాంతి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేష్

కూకట్‌పల్లి: తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేది బోనాలు అని, బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకోవడానికి ప్రభుత్వం సహకరిస్తుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి అన్నారు. గురువారం మూసాపేట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్‌తో కలిసి బోనాల పండుగ ఏర్పాట్ల కోసం ఆలయ ప్రతినిధులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో తొలి పండుగ బోనాలని, వీటి నిర్వహణ కోసం ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో

బాధితులకు ప్రభుత్వమే ఉచిత వైద్యమందించాలి

• బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు
• చికిత్స పొందుతున్న కల్తీకల్లు బాధితులను పరామర్శ


చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

కూకట్‌పల్లి: కల్తీ కల్లు బాధితులకు ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు అన్నారు. కల్తీ కల్లు తాగి పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను గురువారం ఆయన పరామర్శించారు. ఆసుపత్రిలో బాధితులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రోజువారి కూలి పని చేసుకునే వారు ఈ విధంగా కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురవ్వటం బాధాకరమని అన్నారు. ఇప్పటికే కల్తీ కల్లు వల్ల పలువురు చనిపోయారని, ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం చాలా స్పష్టంగా కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం అందించాలన్నారు. సమగ్ర విచారణ జరిపి ఇందుకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు ఆనంద్ గౌడ్, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, బీజేపీ నాయకులు గురుప్రసాద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ కల్లును నివారించాలి : ఐద్వా


నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

బాలానగర్: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని దిల్‌కుష్ నగర్‌లో కల్తీ కల్లుని నివారించాలని గురువారం నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు ఏ. విజయ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కల్తీ కల్లు లేకుండా చూడాలని, ఎక్సైజ్ డిపార్టుమెంట్ అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు ప్రైవేట్ హాస్పిటల్‌లో వైద్యం అందించి నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. లేని పక్షంలో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్ జహాన్, సులోచన, మజులును, దీపిక, రాజు తదితరులు పాల్గొన్నారు.

గీతా పారాయణం.. గోరింటాకు పండగ



చందానగర్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ మహిళ మోర్చా సమక్షంలో గీతా పారాయణం, మహిళలకు ఆషాఢమాసం గోరింటాకు సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, రాష్ట్ర నాయకులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్‌లు హాజరై మాట్లా డుతూ భగవద్గీత జీవనసారం అని అన్నారు. ఇక గోరింటాకు పెట్టుకోవడం ఆరోగ్యకరమన్నారు. కార్యక్రమంలో వక్తలు మోహన్‌రావు, మహేశ్వర్, వేముల వేణుగోపాల్, మహిళా నాయకురాలు పద్మా, మేరీ, పార్వతి, నిర్మల, వినయ తదితరులు పాల్గొన్నారు.

రెడీమిక్స్ లారీ ఢీకొని యువకుడి మృతి



చందానగర్ : రెడీమిక్స్ లారీ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఖమ్మం జిల్లా కల్లూర్ మండలం రాళ్ళ బహుజర గ్రామానికి చెందిన గుర్రం వెంకట రామారావు (29) నల్లగండ్లలో హాస్టల్‌లో ఉంటున్నాడు. మదీనాగూడ ఈంపల్స్ కాలేజీ ప్రిన్సిపల్ వద్ద కార్ డ్రైవర్‌గా కుదిరాడు. అయితే గురువారం మదీనాగూడ నుంచి లింగంపల్లి మీదుగా తెల్లాపూర్‌కు రాపిడో బైక్ బుక్ చేసుకొని వెళ్తున్నాడు. నల్లగండ్ల ఫ్లైఓవర్ వద్దకు రాగానే రెడిమిక్స్ లారీ బైక్‌ను ఢీకొట్టడంతో బైక్ వెనకాల కూర్చున్న గుర్రం వెంకట రామారావు కింద పడడంతో లారీ అతనిపై నుంచి వెళ్ళింది. తీవ్రంగా గాయపడ్డ అతన్ని ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. బైక్ డ్రైవర్‌కు చిన్నపాటి గాయాలయ్యాయి. ఈ మేరకు చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మూసాపేట: బాలాజీనగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ భీమ లింగప్ప గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బాలాజీనగర్ సాయిబాబా టెంపుల్, రాందేవ్ హాస్పిటల్, ఓమ్ని హాస్పిటల్, బాలాజీనగర్ మెయిన్ రోడ్డు, వివేక్ నగర్ రోడ్డు నంబర్ 1, 3, 4, కమ్యూనిటి హాల్, న్యూ బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్, వైఎస్ఆర్ విగ్రహం, ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఘన నివాళి



కూకట్‌పల్లి: వడ్డేపల్లి నర్సింగరావు జయంతి సందర్భంగా దేశాల్ మిత్రమండలి సభ్యులు గురువారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జస్వంత్‌రావు మాట్లాడుతూ.. ఆయన చూపిన మార్గం మరువలేనిదన్నారు. నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

గచ్చిబౌలి: చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఏఎస్ఐ శంకర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.గచ్చిబౌలిలోని ఇండియన్ ఇమ్యూనోలాజికల్ లిమిటెడ్‌లోని పోచమ్మ కుంటలో గుర్తు తెలియని వ్యక్తి (30–40) మృతదేహం తేలియాడుతోందని గురువారం ఉదయం 8.30 గంటలకు సెక్యూరిటీ ఇంచార్జ్ జి.సురేష్ గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE :: AT SECUNDERABAD
OS NO. 275 / 2021

Between:
State Bank of India, Retail Assets Central Processing Centre -I, SARC Wing, Patny Centre, Secunderabad, Rep. by its Manager ...Plaintiff
And
Mr. Prudhvidhar Pasupuleti ... Defendants
To
Mr. Prudhvidhar Pasupuleti S/o. P Venkateswarlu, H.No. 8-3-231/F/S/1, Sri Krishna Nagar, Yousufguda, Hyderabad - 500 045. **And also at:** Plot No. 24-298& 299A, 3rd Floor, Bhavani Plaza, KPHB, Hyderabad -72 .

Please take notice that the above named plaintiff instituted the above suit against you as Defendants for recovery of **Rs.6,42,976-00** Ps You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on **22-08-2025 at 10.30 AM**. In default of your appearance the suit will be heard and decided in your absence.absence.
//By order of the Court.//
D.K. Lakshmi Kumari,
Advocate, Flat no.304, Manikanta Paradise Apart, Dwarakanagar, Phase-II, Uppal, Hyderabad-39.
Counsel for the Plaintiff

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

కిటకిటలాడిన సాయినాథుడి ఆలయాలు


కూకట్‌పల్లి సాయిబాబా ఆలయంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


పూజలో పాల్గొన్న భక్తులు


వివేకానందనగర్‌లోని పూజలో ఎంపీ ఈటల రాజేందర్, ఆలయ చైర్మన్ రాజేశ్వరరావు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో గురుపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సాయిబాబా ఆలయాల్లో ఉదయం కాకడ హారతి, పంచామృత అభిషేకాలు, సాయినాథునికి అలంకరణ, సామూహిక సాయి సత్యవ్రతం, మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సంధ్యాహారతి, భజన, పల్లకీ సేవ వంటి పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి, బాలానగర్, కేపీహెచ్‌బీలోని సాయిబాబా ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. వివేకానందనగర్‌లోని అయ్యప్ప స్వామి దేవస్థానంలోని షిరిడీ సాయి బాబా మందిరంలో 28వ వార్షికోత్సవం, ఆషాఢమాస గురు పౌర్ణమి సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్, ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.


వివేకానందనగర్‌లో సాయిబాబా ఆలయంలో..


కేపీహెచ్‌బీ కాలనీ సాయిబాబా ఆలయంలో.. టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ తదితరులు


పూజలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



కూకట్‌పల్లి కోర్టులో గురు పౌర్ణమి సందర్భంగా సీనియర్ న్యాయవాదులను సన్మానించిన న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్‌రెడ్డి



ఎల్లమ్మబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు